W W W.EPAPER.MAHADAILY.COM

ANN తెలుగు

# మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

27-11-2025




08

మహా ఎఫెక్ట్..

## ఇసుక లారీలపై ప్రత్యేక దాడులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ఇసుక ర్యాంపుల వద్ద నెలకొన్న అక్రమాలు, అన్యాయలతో పాటు తాజా వివాదం పెద్ద ఎత్తున చర్చనీయాంశమవడంతో రెవెన్యూ శాఖ కదిలింది. బుధవారం తాసిల్దార్ అద్దంకి నరేష్ బుధవారం స్వయంగా రంగంలోకి దిగి ఇసుక లారీలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.





## రాత్రికి రాత్రే రాజయోగం

- రిజర్వేషన్ల రూపంలో పేదోడికి జాక్‌పాట్!
- అక్కడ ఎలక్షన్ లేదు.. సెలక్షనే!
- ఒక్క ఓటు అడగకుండానే గ్రామ సింహాసనం
- చీపుర్లు అమ్మే స్థాయి నుంచి సర్పంచ్ పీఠం దాకా.. ఇది కదా అసలైన అదృష్టం!
- మహర్దశ అంటే ఇదే.. పైసా ఖర్చు లేకుండానే పల్లె పోరులో పేదలకు పట్టాభిషేకం.
- ఖమ్మం, వికారాబాద్‌లలో వింత.. నామినేషన్ వేస్తే చాలు ఆ సీటు వారిదే!

10



02

## చెలరేగిపోతున్న ఇసుకసురులు

టేకులపల్లి మండలంలో చెలరేగిపోతున్న ఇసుక మాఫియా శంభునిగూడెం సంపత్ నగర్ చంద్రు తండా గ్రామాల్లో ఇసుక ట్రాక్టర్లతో ఇష్టం వచ్చినట్లుగా పంట పొలాలను రహదారులను ధ్వంసం చేస్తున్నారని గ్రామస్తులు అడ్డుకుంటున్న వెనక్కి తగ్గని ఇసుక మాఫియా రోజు రోజుకి పెరుగుతున్న ఆగడాలు ప్రజా ప్రతినిధులు అధికార పార్టీ నాయకుల అండదండలతో రెచ్చిపోతున్నారని వాదనలు సైతం వినిపిస్తుంది గ్రామస్తుల అడ్డుకుంటున్న వాళ్లతో వాగ్వాదానికి దిగి పోలీస్ స్టేషన్ సంప్రదించిన సందర్భాలు ఉన్నాయి.




10

# కార్పొరేట్ గూటిలో కన్నీటి గాథలు

## పట్టించుకోని అధికారుల తీరుపై విస్మయం

- అక్రమాల అడ్డాగా విద్యాసంస్థ
- ఫిర్యాదు చేసినా స్పందన కరువు!
- విద్యార్థుల ఆర్తనాదాలు వినిపించలేదా..?
- నిద్రపోతున్న విద్యాశాఖ యంత్రాంగం
- అనుమతులు లేవు.. అడిగేవారు లేరు
- వెలుగుమట్ల కాలేజీలో అంతులేని ఆగడాలు
- భద్రత లేని చదువులు

### కనీస భద్రతలు కరువు

ఖమ్మం జిల్లా వెలుగుమట్ల పరిధిలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాల తీరు ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం పక్కన పెడితే, కనీస భద్రత కల్పించడంలోనూ సదరు యాజమాన్యం విఫలమైందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా కళాశాలలోని కొందరు అధ్యాపకులు విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని, వారి మాటలు, చేతలు విద్యార్థులను మానసిక ఆందోళనకు గురిచేస్తున్నాయని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి.

“ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన విద్యాలయాలు వ్యాపార కేంద్రాలుగా మారుతున్నాయా? క్రమశిక్షణ నేర్పించాల్సిన చోట వేధింపులు రాజ్యమేలుతున్నాయా? ఖమ్మం నగర శివారులోని వెలుగుమట్ల ప్రాంతంలో ఉన్న ఓ ప్రముఖ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అవుననే అనిపిస్తోంది. అక్రమ అడ్మిషన్లు, అధ్యాపకుల అసభ్య ప్రవర్తన, అనుమతి లేని భవనాల్లో తరగతులు నిర్వహిస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. కళ్ళ ముందు అన్యాయం జరుగుతున్నా, బాధ్యత గల పదవుల్లో ఉన్నవారు మౌనం వహించడం వెనుక ఆంతర్యం ఏమిటనే ప్రశ్న ఇప్పుడు సర్వత్రా వినిపిస్తోంది.

02

FOLLOW: @ANNTELUGU

27-11-2025

WWW. EPAPER.MAHAADAILY.COM

భద్రాద్రి కొత్తగూడెం

మహా పత్రిక

ANN తెలుగు


## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుని ధర్మం

### మణుగూరు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ సూరి రెడ్డి



**మణుగూరు, మహా:** నేషనల్ లా డేను పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చైర్మన్‌గా వ్యవహరించిన రాజ్యాంగ రచన కమిటీ రూపొందించిన భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న అంగీకరించుకున్న రోజు గౌరవార్థమే నేషనల్ లా డేగా జరుపుకుంటున్నామని ఆయన వివరించారు. 1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి రావడంతో ఆ రోజును గణతంత్ర దినోత్సవంగా ప్రకటించుకున్నామని గుర్తుచేశారు. రాజ్యాంగంలో సమాన హక్కులు, స్వేచ్ఛలు, సామాజిక న్యాయం, కర్తవ్యాలు వంటి అంశాలు ప్రతి పౌరుని రక్షణ కోసం రూపొందించబడ్డాయని ఆయన అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించడం, అందులోని విలువలను, బాధ్యతలను నిష్ఠగా పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అర్థం శ్రీనివాస్ రెడ్డి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అంకం సర్వేశ్వరరావు, మణుగూరు సిఐ పార్థీ నాగబాబు, న్యాయవాదులు, చిర్ర రవి, చిర్ర సరస్వతి, కందిమల్ల నరసింహారావు, కోసం భాస్కర్, బొమ్మ రామకోటయ్య, కుర్మ విజయరావు, సావిత్రి, నగేష్ కుమార్, శైలజ సంధ్య లావణ్య రామ్మోహన్ రావు మధు మేదరమెట్ల శ్రీనివాసరావు గద్దల సాంబశివరావు బి సునిత, ధనసరి నరసింహమూర్తి, కోర్టు సిబ్బంది మాధవరావు, సామ్రాజ్యం, ప్రసన్న, నాగేంద్ర కుమార్, కోర్టు కానిస్టేబుల్ బుచ్చిబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చెలరేగిపోతున్న ఇసుకసురులు

### తెల్లారుజామున అదెచ్చగా తోలకాలు.. అధికారుల పర్యవేక్షణ శూన్యం



**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం లో చెలరేగిపోతున్న ఇసుక మాఫియా శంభునిగూడెం సంపత్ నగర్ చంద్రు తండా గ్రామాల్లో ఇసుక ట్రాక్టర్లతో ఇష్టం వచ్చినట్లుగా పంట పొలాలను రహదారులను ధ్వంసం చేస్తున్నారని గ్రామస్తులు అడ్డుకుంటున్న వెనక్కి తగ్గని ఇసుక మాఫియా రోజు రోజుకి పెరుగుతున్న ఆగడాలు ప్రజా ప్రతినిధులు అధికార పార్టీ నాయకుల అండదండలతో రెచ్చిపోతున్నారని వాదనలు సైతం వినిపిస్తుంది గ్రామస్తుల అడ్డుకుంటున్న వాళ్లతో వాగ్వాదానికి దిగి పోలీస్ స్టేషన్ సంప్రదించిన సందర్భాలు ఉన్నాయి ఇటీవల ఫారెస్ట్ అధికారి ఇసుక ట్రాక్టర్లు అడ్డుకుంటే ట్రాక్టర్ తో గుద్ది చంపుతామని బెదిరింపులు ధోరణికి పాల్పడ్డ సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి దీనిని నివారించాలని ప్రజలు వాపోతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వివరిస్తున్నారు.

## కాంగ్రెస్ నేత సూర్యం కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ బలరాం నాయక్..



**మణుగూరు, మహా:** మణుగూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు బండ్ల సూర్యం ఇటీవల మృతిచెందిన ఘటనపై ఎంపీ, కేంద్ర మాజీ మంత్రివర్యులు పోరిక బలరాం నాయక్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన అన్నారం గ్రామానికి చేరుకుని సూర్యం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదరుస్తూ బలరాం నాయక్ మాట్లాడారు. సూర్యం గ్రామ ప్రజల కోసం చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి. ప్రజలపట్ల ఆయనకున్న అనుబంధం ఎంతో విశేషం. అలాంటి నిబద్ధత గల నాయకుడిని కోల్పోవడం మండలానికి పెద్ద లోటు. కొన్ని రాజకీయ వర్గాలు ప్రజా సమస్యలను పక్కన పెట్టి లబ్ధి రాజకీయాలు చేస్తూ ఉన్నాయన్నది బాధాకరం. సూర్యం సేవాధార్మికత నేటి నాయకులకు పాఠం కావాలని వ్యాఖ్యానించారు. ఈ సమయంలో కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల సర్వేశ్వరరావు, పోలమూరి రాజు, బానోత్ లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ మాజీ టౌన్ అధ్యక్షుడు కురం రవి ముదిరాజ్, సుంకరపల్లి నాగరాజు, వాసంశెట్టి వెంకట్రావు, ఎం రహీం పాష, ఎన్ఎస్‌యూఐ నాయకులు ఆరిఫ్, ఐఎన్‌టీయూసీ నాయకులు, వెలగపల్లి జాన్, మణుగూరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐతనబోయిన సతీష్ ముదిరాజ్, గ్రామ పెద్దలు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ జాగిలాలతో మత్తు పదార్థాల తనిఖీలు



**టేకులపల్లి - మహా:** మండల కేంద్రంలో మత్తు పదార్థాలను కనిపెట్టేందుకు జాగిలాలతో పోలీసులు బుధవారం తనిఖీలు చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ , ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్ర భాను ఆదేశాల మేరకు గంజాయి, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ ను కనిపెట్టేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలాలతో మండలంలోని పాత గంజాయి నేరస్తుల ఇళ్లల్లో, నిర్మాణుష్య ప్రదేశాలలో టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ , జాగిలం తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మండలం లోని పలుచోట్ల టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో గంజాయి పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇళ్లు

### అర్హులను ఇతర పార్టీల ముద్ర వేసి ఇందిరమ్మ ఇళ్లు దూరం వైనం

### అధికారులు కీలుబొమ్మలుగా మారారని ధ్వజం



**టేకులపల్లి - మహా:** గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ కార్యకర్తలకే కేటాయించారంటూ నిజమైన అర్హులు పలువురు వాపోతున్నారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమలుకాని హామీలిచ్చి తీరా ఆదికారంలో వచ్చి అధికార మదం చూపిస్తున్నారని విమర్శలు సైతం వినిపిస్తుంది గ్రామాలలో ఇంద్రమ్మ ఇల్లు కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించి నిజమైన అర్హులను ప్రతిపక్ష పార్టీ కార్యకర్తగా చూపించి ఇందిరమ్మ ఇళ్ళను దూరం చేశారంటూ అధికారుల పైన ప్రజా ప్రతినిధులు పైన ప్రజలు మండిపడుతున్నారు గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలు అని వేసి కాంగ్రెస్ నాయకుల చేతికి పగ్గాలు ఇస్తే సామాన్య ప్రజలు ఇతర పార్టీల కార్యకర్తలకు అర్హత ఉన్న కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయలేదని అహంతో వాళ్లకు సంక్షేమ పథకాలు గాని ఇల్లు గాని దూరం చేసి రాక్షస ఆనందం పొందుతున్నానని మండిపడుతున్నారు ప్రభుత్వాలు శాశ్వతం కావని ప్రజలు శాశ్వతం అని ప్రజలు తలుచుకుంటే పార్టీలు ప్రభుత్వాలు కనుమరుగు అయిపోతాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తించాలని వాళ్ళ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నేడు అధికారులు కీలుబొమ్మలుగా మారారని అధికారంలోకి వచ్చిన పార్టీ నాయకులు చేతులలో ప్రజలు వాపోతున్న



## మణుగూరు న్యాయవాదికి న్యాయశ్రీ అవార్డు

**మణుగూరు, మహా:** ఏజెన్సీ ప్రాంత ప్రజలకు న్యాయసేవలు అందిస్తూ న్యాయవాద వృత్తిలో నిరంతరం కొనసాగుతున్న సీనియర్ న్యాయవాది బొమ్మ రామకోటయ్యకు ప్రతిష్ఠాత్మక న్యాయశ్రీ అవార్డు లభించింది. హైదరాబాద్‌లో మెగా సిటీ నవకల వేదిక అండ్ ఆర్ఆర్ఆర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 25న నేషనల్ లా డే పురస్కరించుకొని నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. న్యాయరంగంలో రామకోటయ్య చేసిన సేవలు, ముఖ్యంగా దూర ప్రాంతాల్లోని గిరిజనులకు చట్టపరమైన అవగాహన కల్పించడంలో ఆయన చూపుతున్న అంకితభావాన్ని పరిశీలించి అవార్డుకు ఎంపిక చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. ప్రజల సమస్యలను పట్టించుకునే తన నిబద్ధతే ఆయన్ని ప్రత్యేకంగా నిలబెట్టిందని పేర్కొన్నారు. గత పదేళ్లుగా మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో న్యాయ సేవలు అందిస్తున్న సీనియర్ న్యాయవాదులను ఈ అవార్డుల ద్వారా ప్రోత్సహిస్తూ మరిన్ని న్యాయ సేవలు అందించేందుకు ఈ అవార్డులు అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు. అవార్డు అందుకున్న సీనియర్ న్యాయవాది ఉమా రామకోటయ్యని మణుగూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు బుధవారం శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ అవార్డు మణుగూరు న్యాయవర్గానికి గౌరవాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు.

# రాజ్యాంగం సాక్షిగా కాంగ్రెస్ మోసం



## అంబేద్కర్ ఆశయాల అమలులో మోదీ సర్కార్ ఆదర్శం.. గిరిజన బిడ్డను రాష్ట్రపతిని చేసి రాజ్యాంగ స్ఫూర్తిని చాటిన ఘనత బీజేపీదే

- పదవుల కోసమే కాంగ్రెస్ నేతల ప్రమాణాలు
- పంచ తీర్థాల అభివృద్ధి నుండి ఆర్టికల్ 370 రద్దు వరకు.. బాబాసాహెబ్ బాటలో కేంద్రం పయనం
- భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి



**ఖమ్మం, మహా:** భారతదేశానికి దిశానిర్దేశం చేస్తూ, భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటేలా సర్వజన ఆమోదయోగ్యమైన అద్భుత రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని బీజేపీ జాతీయ నాయకులు, తమిళనాడు మరియు కర్ణాటక రాష్ట్రాల కో-ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి కొనియాడారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలోని గ్రైన్ మార్కెట్ అంబేద్కర్ కాలనీలో ఉన్న బాబాసాహెబ్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పొంగులేటి ప్రసంగిస్తూ, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు , పాలకుల తీరుపై తీవ్ర స్థాయిలో స్పందించారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవులు, అధికారం పొందిన కాంగ్రెస్ మంత్రులు , నాయకులు నేడు అంబేద్కర్ స్ఫూర్తిని పూర్తిగా గాలికి వదిలేశారని విమర్శించారు. అధికారం లేనప్పుడు రాజ్యాంగం గురించి గొప్పగా మాట్లాడిన వారు, ఇప్పుడు పదవుల్లో కూర్చొని రాజ్యాంగ విలువల పట్ల గౌరవం లేకుండా వ్యవహరించడం శోచనీయమని, కేవలం ఓట్ల కోసమే అంబేద్కర్ పేరును వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. పాలకులే రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా నడుచుకుంటే సామాన్యులకు న్యాయం ఎలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. అదే సమయంలో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిని మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తోందని పొంగులేటి సుధాకర్ రెడ్డి వివరించారు. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో ఏ ప్రభుత్వం చేయని విధంగా, దేశ చరిత్రలోనే తొలిసారిగా సమాజంలోని అట్టడుగు వర్గానికి చెందిన ఒక గిరిజన మహిళ, ద్రౌపది ముర్మును దేశ అత్యున్నతమైన రాష్ట్రపతి పీఠంపై కూర్చోబెట్టి బీజేపీ ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని చాటిచెప్పిందని గుర్తుచేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, నాయకులు సన్నీ ఉదయ్ ప్రతాప్, మండడపు సుబ్బారావు, చిలివేరి రమేష్, నున్నా రవి కుమార్, నాయుడు రాఘవరావు, గుత్తా వెంకటేశ్వర్లు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, రవి రాథోడ్,పెరుమాళ్ళ విజయ రాజు, నరుకుల వెంకటేశ్వర్లు,మంద సరస్వతి, వీరెల్లి రాజేష్, కందుల శ్రీకృష్ణ, ఆర్ వి ఎస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం ఔన్నత్యాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

### డీసీపీ ఏఆర్ కుమారస్వామి

**ఖమ్మం, మహా:** భారత రాజ్యాంగం ఔన్నత్యాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అడిషనల్ డీసీపీ ఏఆర్ కుమారస్వామి అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనల మేరకు బుధవారం ఖమ్మం పోలీస్ హెడ్ క్వాటర్స్ పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించారు.రాజ్యాంగ ప్రవేశిక సామూహిక పఠనాన్ని చేపట్టారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీకి గుర్తుగా ఏటా నవంబరు 26న 'జాతీయ రాజ్యాంగ దినోత్సవం'గా నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ఐ కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## ఏన్కూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన కల్లూరు ఏసిపి

**ఏన్కూర్, మహా:** ఏన్కూర్ పోలీస్ స్టేషన్ ను కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ సందర్శించారు. ఇటీవల కల్లూరు ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన నూతన ఏసిపి బుధవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, సి సి టి ఎన్ ఎస్ అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, సస్పెక్ట్ షీట్‌లు, పెండింగ్ కేసులు పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు విధిగా అమలు చేయాలని సూచించారు.

## ఉదయం ఓటు.. మధ్యాహ్నం ఫలితం



**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా పల్లెలు రాజకీయ వేడిని సంతరించుకున్నాయి. గ్రామాల్లో ప్రజాస్వామ్య పండుగకు ముహూర్తం ఖరారైంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. కేవలం ఎన్నికల నిర్వహణే కాకుండా, ఫలితాల వెల్లడిలోనూ సరికొత్త విధానాలతో అధికారులు సిద్ధమయ్యారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్వయంగా రంగంలోకి దిగి, మూడు విడతల్లో జరగనున్న ఈ ఎన్నికల ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు భారీ వ్యూహరచన చేశారు. పోలింగ్ ముగిసిన గంటల వ్యవధిలోనే ఫలితాలు వెల్లడించేలా తీసుకున్న నిర్ణయం ఇప్పుడు సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తోంది. ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లాలో మొత్తం 566 గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాలకు, అలాగే 5,168 వార్డు సభ్యుల స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించేందుకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ ఎన్నికల ప్రక్రియ డిసెంబర్ నెలలో ఓ జాతరలా సాగనుంది. మొదటి విడతగా డిసెంబర్ 11న, రెండవ విడత డిసెంబర్ 14న, చివరగా మూడవ విడత డిసెంబర్ 17న పోలింగ్ జరగనుంది. విశేషమేమిటంటే, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ జరిగిన రోజే కౌంటింగ్ కూడా పూర్తి చేయనున్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఓటర్లు తమ తీర్పును బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం చేస్తే, మధ్యాహ్నం 2 గంటల నుండే కౌంటింగ్ మొదలుపెట్టి వెనువెంటనే విజేతలను ప్రకటించేలా అధికారులు ప్లాన్ చేశారు.ఎన్నికల నోటిఫికేషన్ల జారీకి కూడా తేదీలు ఖరారయ్యాయి. నవంబర్ 27న తొలి విడతకు, నవంబర్ 30న రెండో విడతకు, డిసెంబర్ 3న మూడో విడతకు నోటిఫికేషన్లు విడుదల కానున్నాయి.

# రైతు కంట కన్నీరు..



## రేవంత్ సర్కార్‌కు పెనుముప్పు... కాంగ్రెస్ తీరు మారకపోతే కేసీఆర్ గతే పడుతుంది

- 'అహ నా పెళ్లంట' సినిమాను తలపిస్తున్న రేవంత్ పాలన
- రాజ్యాంగ స్ఫూర్తిని మంటగలిపిన పాలకులు
- ఖమ్మం రైతు దీక్షలో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఆగ్రహం
- కేంద్రం నిధులు ఇస్తున్నా రాష్ట్రం విఫలం
- కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి
- ఫ్యూచర్ సిటీ పేరుతో లక్షల కోట్ల దందా
- బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు
- రైతు దీక్షలో గోడు వెళ్ళబుచుకున్న రైతులు







**ఖమ్మం, మహా:** రాష్ట్రంలో అన్నం పెట్టే రైతన్న ఆవేదనలో కూరుకుపోతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తూ కాలం గడుపుతోందని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ దగ్గర బీజేపీ , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రైతు దీక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సాక్షిగా ప్రమాణం చేసిన పాలకులు, నేడు రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నారని ఆయన మండిపడ్డారు. బాబాసాహెబ్ ఆశయాలకు విరుద్ధంగా పాలన సాగిస్తూ, రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. అన్నదాతల ఉసురు పోసుకున్న ఏ ప్రభుత్వమూ మనుగడ సాగించలేదని, గతంలో కేసీఆర్ సర్కార్ కూడా రైతులను మోసం చేసే కుప్పకూలిందని గుర్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తప్పు చేస్తూ పతనానికి బాటలు వేసుకుంటోందని, రైతుల జోలికొస్తే కాంగ్రెస్ పార్టీకి కూడా కేసీఆర్ గతే పడుతుందని ఆయన జోస్యం చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్న లెక్కలకు, క్షేత్రస్థాయి వాస్తవాలకు పొంతన లేదని పొంగులేటి సుధాకర్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి నెలకు 18 వేల కోట్ల ఆదాయం వస్తుందని గొప్పలు చెబుతున్న సీఎం, అందులో 14 వేల కోట్లను కేవలం ఉద్యోగుల జీతాలకు, గత ప్రభుత్వం చేసిన అప్పుల వడ్డీలకే వెచ్చిస్తున్నారని గణాంకాలతో సహా వివరించారు. ఇక మిగిలిన అరకొర 4 వేల కోట్లతో రైతులకు బోనస్, రుణమాఫీ, రైతు భరోసా వంటి భారీ పథకాలను ఎలా అమలు చేస్తారని ఆయన సర్కారును సూటిగా ప్రశ్నించారు. చేతిలో చిల్లిగవ్వ లేకుండా ఆరు గ్యారెంటీలు ఎలా నెరవేరుస్తారని నిలదీశారు. కేవలం మాయమాటలతో కాలం వెళ్లదీస్తూ, హామీల అమలును అటకెక్కించారని, ఇది ముమ్మాటికీ రైతులను వంచించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### సినీ ఫక్కీలో సర్కార్ తీరు 'కోట' పాత్రతో ఎద్దేవా

రాష్ట్ర ప్రభుత్వ పనితీరును వివరిస్తూ బీజేపీ నేతలు 'అహ నా పెళ్లంట' సినిమాలోని కోట శ్రీనివాసరావు పాత్రతో పోల్చి చేసిన వ్యాఖ్యలు సభలో ఆలోచింపజేశాయి. సినిమాలో పిసినారి పాత్రధారి ప్లేటులో అన్నం లేకుండా కేవలం కోడిని చూపించి కడుపు నింపుకోమన్నట్లుగా, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులకు ఏమీ చేయకుండానే అన్నీ చేసినట్లు భ్రమ కల్పిస్తోందని ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయిలో పథకాలు అందకపోయినా, పేపర్లలో మాత్రం ప్రకటనలు గుప్పిస్తూ సినిమా చూపిస్తున్నారని సెటైర్లు వేశారు. ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టే రోజులు పోయాయని, రైతులు అన్నీ గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

### లిలిరియల్ ఎస్టేట్ దందా..

కాంగ్రెస్ పాలకులు ప్రజా సేవను వదిలేసి రియల్ ఎస్టేట్ వ్యాపారుల అవతారమెత్తారని బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు ఆరోపణ చేశారు. 'ఫ్యూచర్ సిటీ' పేరుతో పారిశ్రామికవేత్తలకు విలువైన భూములు కట్టబెడుతూ సుమారు 6 లక్షల కోట్ల భారీ కుంభకోణానికి తెరలేపారని ఆరోపించారు. పేదలకు ఇవ్వాల్సిన భూములను లాక్కుని, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. మరోవైపు గ్రామాల్లో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారని, సర్పంచులకు నిధులు ఇవ్వకపోవడంతో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లే పరిస్థితి కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కూడా నాసిరకంగా సాగుతోందని, పక్క జిల్లాలో గోడ కూలితే ఇల్లు మొత్తం కుప్పకూలిన ఘటనలే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయంగా ఎంతో చైతన్యవంతమైనదని, ఇక్కడి నుండే ఉప ముఖ్యమంత్రితో పాటు మరో ఇద్దరు కీలక మంత్రులు ఉన్నప్పటికీ, రైతుల బతుకులు మాత్రం మారలేదని బీజేపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.

### రైతు దీక్షలో కోడు వెళ్లవచ్చుకున్న రైతులు

ఈ కార్యక్రమం కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా, రైతుల కష్టసుఖాలను పంచుకునే రైతు దీక్ష సాగింది. ముఖ్యంగా వేదికపైకి రైతులైన పుల్లయ్య, వెంకట్, కిరణ్, వీరస్వామి, వెంకట నారాయణ, రాములు, గోపి (రామవరం), బాలకృష్ణ, రమేష్ గుప్తా, ప్రసాద్, సుబ్బారావు, చింతకాని రామారావు, భద్రం , కృష్ణ తదితరులను సాదరంగా ఆహ్వానించి, వారు పడుతున్న బాధలను నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు రేవంత్ రెడ్డి పాలనలో పడుతున్న కష్టాలను దీక్షలో తెలియజేశారు. రుణమాఫీ, ధాన్యానికి బోనస్, పంట నష్టపరిహారం, పత్తి కొనుగోలలో నష్టాలు తైతరాంశాలు స్థానిక నేతలకు వివరించారు. ఈ రైతు దీక్షలో నాయకులు సన్నీ ఉదయ్ ప్రతాప్, మండడపు సుబ్బారావు, చిలివేరి రమేష్, నున్నా రవి కుమార్, నాయుడు రాఘవరావు, గుత్తా వెంకటేశ్వర్లు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, రవి రాథోడ్,పెరుమాళ్ళ విజయ రాజు, నరుకుల వెంకటేశ్వర్లు,మంద సరస్వతి, వీరెల్లి రాజేష్, కందుల శ్రీకృష్ణ, ఆర్ వి ఎస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### కేంద్రం సహకారం ..రాష్ట్ర సర్కార్ వైఫల్యం

వ్యవసాయ రంగానికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా నిలుస్తోందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటూ కేంద్రంపై నిందలు వేస్తోందని కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం అడిగిన దానికంటే ఎక్కువగా, సుమారు 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి మంజూరు చేసిందని గుర్తు చేశారు. అయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ వ్యవస్థలోని లోపాల వల్ల రైతులు ఎరువుల కోసం చెప్పులు క్యూలైన్లలో పెట్టి పడిగాపులు కాయాల్సిన దుస్థితి దాపురించిందని మండిపడ్డారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏటా రూ. 6,000 నేరుగా రైతుల ఖాతాల్లో వేస్తూ మోదీ భరోసా ఇస్తుంటే, రేవంత్ సర్కార్ మాత్రం రైతు బంధు (రైతు భరోసా) ఇవ్వకుండా దాటవేస్తోందని విమర్శించారు.




# నేటి నుంచే నామినేషన్ల జాతర..!

- సర్పంచ్ బరిలో దిగుతున్నారా?
- నామినేషన్లలో ఈ తప్పులు చేశారో.. అంతే సంగతులు!
- డిసెంబర్ 11న తొలి విడత పోలింగ్.
- నామినేషన్ వేసే అభ్యర్థులు కచ్చితంగా పాటించాల్సిన నిబంధనలివే

**ఖమ్మం, మహా:** గ్రామాల్లో రాజకీయ వేడి రాజుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మొదలవడంతో పల్లెలు సందడిగా మారాయి. ఇప్పటికే గ్రామాల్లో పోలీస్ చెక్ పోస్టులు ఏర్పాటు కాగా, నేటి నుంచే (నవంబర్ 27) తొలివిడత నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఎన్నికల బరిలో దిగే అభ్యర్థులు నామినేషన్ల విషయంలో ఏ చిన్న పొరపాటు చేసినా, అధికారులు నిర్దేశించిన నిబంధనలు పాటించకపోయినా పరిశీలన దశలోనే వారి అభ్యర్థిత్వం రద్దయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి పోటీ చేయాలనుకునే వారు నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండటం అత్యవసరం. జిల్లాలో స్థానిక ఎన్నికల కోలాహలం మొదలైంది. రేపటి నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుండటంతో ఆశావహులు తమ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థికి కనీసం 21 సంవత్సరాల వయస్సు నిండి ఉండటం తప్పనిసరి. అభ్యర్థి ఆయా గ్రామంలో ఓటరుగా నమోదై ఉండటంతో పాటు, వారిని ప్రతిపాదించే వ్యక్తి కూడా సంబంధిత వార్డు ఓటరు జాబితాలో కచ్చితంగా ఉండాలి. నామినేషన్ పత్రాలను ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు మాత్రమే సమర్పించాల్సి ఉంటుంది. సమయం దాటితే నామినేషన్లను స్వీకరించరు. నామినేషన్ వేసే సమయంలో ఆర్థికపరమైన అంశాలు కూడా కీలకం. అభ్యర్థితో పాటు వారిని ప్రతిపాదించే వ్యక్తి కూడా ఇంటి పన్నులు చెల్లించి, గ్రామ పంచాయతీ నుంచి 'నో డ్యూ సర్టిఫికెట్' (బకాయిలు లేనట్లు ధృవీకరణ పత్రం) తీసుకోవాలి. ఎన్నికల డిపాజిట్ విషయానికి వస్తే, జనరల్ కేటగిరీలో సర్పంచ్ అభ్యర్థి రెండు వేల రూపాయలు, వార్డు సభ్యుడిగా పోటీ చేసే వారు ఐదు వందల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. రిజర్వ్‌డ్ కేటగిరీలకు (ఎస్సీ, ఎస్టీ, బీసీ) చెందిన అభ్యర్థులు తమ కుల ధృవీకరణ పత్రాన్ని తప్పనిసరిగా జతచేయాలి. ఒకవేళ అది అందుబాటులో లేకపోతే నామినేషన్ ఫారంలోని పార్ట్-3 లో డిప్యూటీ తహసీల్దార్ సంతకం చేయించాల్సి ఉంటుంది. వీరికి డిపాజిట్ రుసుములలో సగం మినహాయింపు ఉంటుంది. అంటే రిజర్వ్‌డ్ కేటగిరీ సర్పంచ్ అభ్యర్థి వెయ్యి రూపాయలు, వార్డు అభ్యర్థి 250 రూపాయలు చెల్లిస్తే సరిపోతుంది.నామినేషన్ పత్రాలతో పాటు ఇద్దరు సాక్షుల స్వీయ ధృవీకరణ పత్రాలను అన్ని గడులు పూరించి ఇవ్వాలి. అలాగే, రిటర్నింగ్ అధికారి సమక్షంలో ఎన్నికల ఖర్చు ఖాతా నిర్వహిస్తానని తెలిపే డిక్లరేషన్ పై సంతకం చేయాలి. అభ్యర్థి తన గుర్తింపు కార్డు కోసం పాస్‌పోర్ట్ సైజు ఫోటోను సమర్పించాలి. కేవలం నామినేషన్ వేయడమే కాకుండా, స్క్రూటినీ (పరిశీలన) రోజున నిర్ణీత సమయానికి రిటర్నింగ్ ఆఫీసర్ ఎదుట అభ్యర్థి హాజరు కావడం చాలా ముఖ్యం.

# అమల్లోకి కోడ్!

## నిబంధనలు మీరితే అనర్హత వేటు..

- పంచాయతీ పోరుపై ఈసీ కఠిన ఆంక్షలు
- రూ. 50 వేలు మించితే సీజ్..
- గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ నగదుపై డేగకన్ను
- అధికార యంత్రాంగం అప్రమత్తం

**గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమైంది. ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించిన వెంటనే జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) తక్షణం అమల్లోకి వచ్చింది. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూసేందుకు ఎన్నికల సంఘం కఠిన నిబంధనలను విధించింది. జిల్లాల్లో ఈ నిబంధనలు ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు కొనసాగుతాయని, ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.**

ఖమ్మం, మహా

రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ పంచాయతీ ఎన్నికల తేదీలను ప్రకటించడంతో జిల్లాలవారీగా రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన క్షణం నుంచే ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లను ప్రభావితం చేయకుండా ఉండేందుకు, అధికార దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఈసీ అనేక ఆంక్షలను తెరపైకి తెచ్చింది. ఇందులో భాగంగా ఎన్నికల విధులతో సంబంధం ఉన్న అధికారుల బదిలీలు, పోస్టింగ్లపై తక్షణ నిషేధం విధించారు. అత్యవసరమైతే తప్ప అధికారుల బదిలీలకు ఆస్కారం లేదు. అలాగే మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు కొత్త పథకాలను ప్రకటించడం, శంకుస్థాపనలు చేయడం, ప్రభుత్వ వాహనాలను ఎన్నికల ప్రచారం కోసం వాడటం వంటివి పూర్తిగా నిషేధించారు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలోనూ ఎన్నికల సంఘం స్పష్టతనిచ్చింది. ఇప్పటికే మంజూరై పనులు జరుగుతున్న గృహ నిర్మాణ పథకాలు, ఉపాధి హామీ పనులను కొనసాగించవచ్చు కానీ, కొత్తగా పనులను ప్రారంభించకూడదని స్పష్టం చేసింది. అయితే కరవు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మాత్రం ఎస్ఈసీ ప్రత్యేక అనుమతితో బాధితులకు సహాయం అందించే వెసులుబాటు కల్పించారు. రాజకీయ పార్టీలు సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలంటే ముందస్తు అనుమతి తప్పనిసరి అని, రాత్రి వేళల్లో లౌడ్ స్పీకర్ల వినియోగంపై కూడా ఆంక్షలు ఉంటాయని అధికారులు తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో నగదు, మద్యం రవాణాపై పోలీసులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. ఒక వ్యక్తి తన వెంట రూ. 50 వేలకు మించి నగదు తీసుకెళ్లాలంటే దానికి సంబంధించిన సరైన ఆధారాలు చూపించాల్సి ఉంటుంది. ఆధారాలు లేకుండా పట్టుబడితే ఆ నగదును సీజ్ చేసి, కేసు నమోదు చేస్తారు. వైద్యం, పెళ్లిళ్లు, చదువుల కోసం డబ్బు తీసుకెళ్లే వారు రశీదులు లేదా ఆధారాలను వెంట ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. జాతీయ రహదారులతో పాటు ఆర్టీసీ బస్సుల్లోనూ విస్తృత తనిఖీలు చేపట్టారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఖమ్మం,మహా:** పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు సాధారణ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గ్రామానికి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, ఏ విడత పోలింగ్ ఉంటుంది, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు వెంటనే టి-పోల్ వెబ్ సైట్, యాప్ లో నమోదు చేయాలని అన్నారు. టి-పోల్ వెబ్ సైట్, ఎన్నికల సందర్భంగా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించి ఫిర్యాదులను పరిష్కరించాలని అన్నారు. రెండు కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని, పోలింగ్ కేంద్రాలలో మంచి వెలుతురు, ఫర్నిచర్, పవర్ సరఫరా వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 27న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు పంచాయతీ పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాలను జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు.

FOLLOW: @ANNTELUGU
27-11-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక

# ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి విస్తృత పర్యటన

**సత్తుపల్లి పట్టణం,సత్తుపల్లి మండలం, పెనుబల్లి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**



**సత్తుపల్లి, మహా:** ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం విస్తృత పర్యటన చేశారు. సత్తుపల్లి పట్టణం, బాలాజీ దియెటర్ ఎదురుగ నూతన సిరి జ్యుయాలరీస్ షాప్ ను ప్రారంభించారు. బుగ్గపాడు గ్రామం లో నాగేంద్ర స్వామి గుడి లో పూజా కార్యక్రమం లో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. పెనుబల్లి మండలం, వి ఎం బంజర్ గ్రామం లో శ్రీ మహాలక్ష్మి 1 గ్రామ్ గోల్డ్ జ్యుయాలరీ ఫాన్సీ ఐటమ్ నూతన షాప్ ను సైతం ప్రారంభించారు. ఆంజనేయ స్వామి గుడి లో అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. సత్తుపల్లి పట్టణం, 23 వ వార్డ్, హైపర్ ప్రక్కన రిటైర్డ్ టీచర్ వాసిరెడ్డి మధుసూదన్ రావు అనారోగ్యం కారణం గా వారిని పరామర్శించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ ఏ ఎం సీ చైర్మన్ దోమ ఆనంద్,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, సత్తుపల్లి పట్టణ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి,సీనియర్ నాయకులు కమల్ పాషా, కిసర రాంబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ లు, డైరెకర్స్,సత్తుపల్లి పట్టణం, మండలం, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లలో సంతోషంగా జీవించండి

**రాష్ట కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్**



**సత్తుపల్లి, మహా:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సుఖసంతోషాలతో జీవించండి అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు.బుధవారం రామగోవిందాపురం గ్రామానికి చెందిన సయ్యద్ బషీర్ గ ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించి, గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇల్లు పేదల ఆత్మగౌరవానికి ప్రతిక అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని... పట్టాలు రానివారు ఎవరు కూడా నిరాశ చెందాల్సిన పని లేదన్నారు. ప్రాధాన్యత క్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇంటి పట్టాలు అందజేస్తామన్నారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చీఫ్ బిజినెస్ లీడర్ నాగేంద్ర రెడ్డికు అభినందన



**సత్తుపల్లి, మహా:** జీవితంలో ఆర్థిక భద్రత కోసం జీవిత బీమా ఎంతో కీలకమని అడిషనల్ కలెక్టర్ వేణు గోపాల్ తెలిపారు. కొత్తగూడెం బ్రాంచ్ వార్షికోత్సవాన్ని మంగళవారం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన అడిషనల్ కలక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ జీవిత బీమాను కేవలం పెట్టుబడి గా కాకుండా భవిష్యత్ లో ఆర్థిక సవాళ్లకు వ్యతిరేకంగా కుటుంబానికి ఇచ్చే గొప్ప భద్రతగా చూడాలని సూచించారు. ఇటీవల కొత్తగూడెం జిల్లా నుండి మొదటి చీఫ్ బిజినెస్ లీడర్ అయిన నాగంద్ర రెడ్డి తానికొండ తో పాటు కొత్తగూడెం బ్రాంచ్ లో ఉత్తమ లీడర్స్ అడ్వైసర్స్ నువ్వు శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. బాంచ్ మేనేజర్ సతీష్ జక్కుల మాట్లాడుతూ ఈ వార్షికోత్సవం లీడర్స్, అడ్వైసర్స్ లో కొత్త ఉత్సాహన్ని నింపిందని, భవిష్యత్ లో మరింత ఎక్కువ మందికి బీమా సేవలు అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో రాము సుర, ముకుంద్, రాహుల్,రాములు,పాషా, నాగలక్ష్మి, అనిల్,నవీన్,రమేష్ శివలీల,,ఆనంద్,దివ్య,రాందాస్,అనసూర్య, ప్రసాద్, కృష్ణ,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# సాగులో లేని అసైన్డ్ భూమి వెనక్కి..



**ఖమ్మం రూరల్, మహా:** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేటలో సాగులో లేని ప్రభుత్వ అసైన్డ్ భూమిని రెవెన్యూ అధికారులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు. నాయుడుపేట రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 136లో గతంలో భూమిలేని నిరుపేదలకు సాగు చేసుకునేందుకు ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేసింది. అయితే, పట్టాలు పొందిన నాటి నుంచి నేటి వరకు లబ్ధిదారులు ఆ భూమిలో ఎలాంటి సాగు చేయడం లేదని అధికారులు గుర్తించారు.?ఈ క్రమంలో నాయుడుపేట బైపాస్ రోడ్డును ఆనుకుని ఉన్న ఈ భూమిని రెవెన్యూ అధికారులు బుధవారం పరిశీలించి, సుమారు 2 ఎకరాల భూమిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రభుత్వ అవసరాల కోసమే: తహశీల్దార్ ఈ సందర్భంగా తహశీల్దార్ పెల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ.. గతంలో పేదలకు పంపిణీ చేసిన భూమిని వారు సాగు చేసుకోవడం లేదని, ప్రస్తుతం మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ కార్యకలాపాలు, ఇతర అవసరాలకు సరిపడా భూమి అందుబాటులో లేనందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఈ భూమిని భవిష్యత్తులో ప్రభుత్వ అవసరాలకు వినియోగిస్తామని స్పష్టం చేశారు. భూమి స్వాధీనం చేసుకునే సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ఎస్సై రాజారామ్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు ప్రసాద్, క్రాంతి కుమార్, జీపీఓలు కోటేశ్వరావు, వీరబాబు, కొండలరావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# చెక్ బౌన్స్ కేసులో ముద్దాయికి 6 నెలల శిక్ష..

**మణుగూరు, మహా:** అప్పుగా తీసుకున్న డబ్బు తిరిగి చెల్లించేందుకు గాను ఇచ్చిన చెక్కు బౌన్స్ అయినా కేసులో మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి ముద్దాయి గారపాటి సత్యనారాయణకు 6 నెలల జైలు శిక్షతో పాటు ఫిర్యాదుదారునికి రూ.2.5 లక్షలు పరిహారంగా చెల్లించాలని బుధవారం తీర్పునిచ్చారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి.. మణుగూరు మండలం సమితి సింగారం గ్రామానికి చెందిన మేకల రాజయ్య వద్ద సత్యనారాయణ 2018 అక్టోబర్ 21న రూ.2.50 లక్షలు అప్పుగా తీసుకున్నారు. రుణం తిరిగి చెల్లించేందుకు అదే మొత్తానికి సంబంధించిన చెక్కును ఇచ్చారు. అయితే రాజయ్య ఆ చెక్కును బ్యాంకులో జమచేయగా సరిపడా నగదు లేకపోవడంతో చెక్కు బౌన్స్ అయ్యింది. దీంతో రాజయ్య న్యాయవాది ద్వారా నోటీసు పంపినా ఎటువంటి స్పందన లేకపోవడంతో కోర్టు ఆశ్రయించారు. వాదనలు, సాక్ష్యాధారాలను పరిశీలించిన కోర్టు, ముద్దాయి తప్పు నిరూపితమైందని తేల్చి పైశిక్షను విధించింది. ఫిర్యాదుదారుడు రాజయ్య తరపున న్యాయవాది కె నగేష్ కుమార్ వాదనలు వినిపించారు.

మహా పత్రిక
ANN తెలుగు

# విద్యార్థుల ప్రయోగాలు అద్భుతం

## సైన్స్ ఫెయిర్ ప్రదర్శనల వల్ల టాలెంట్ బయటపడుతుంది

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు ప్రతి విద్యార్థి వరకు చేరిన నాడు ఈ ప్రదర్శన సఫలీకృతం ఐనట్టు అని అందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. 53వ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని స్థానిక సెయింట్ మేరీస్ స్కూల్లో మూడు రోజులపాటుగా ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ప్రదర్శన కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే సాంబశివరావు సందర్శించి ప్రసంగించారు. ఈ సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేసుకున్నందుకు జిల్లా కలెక్టర్ కి, జిల్లా విద్యా శాఖ అధికారికి మరి ఇతర బాధ్యులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లుగా పేర్కొన్నారు. సైన్స్ ఫెయిర్ లు విద్యార్థులలో వైజ్ఞానిక పరిజ్ఞానం తాత్విక ఆలోచనలు సృజనాత్మక పెంపొందించుతాయని అన్నారు. నేటి ఈ సైన్స్ ఫెయిర్ లే రేపటి మానవ జీవనానికి అధునాతన సౌకర్యాలకు మార్గాలు అని పేర్కొన్నారు. నేడు ప్రపంచ ఉపయోగిస్తున్న టెక్నాలజీ విద్యార్థుల ప్రయోగాలద్వారా అభివృద్ధి సాధించినదని తెలిపారు. ముందుగా సైన్స్ ఫెయిర్ ను ఎమ్మెల్యే ప్రారంభించి విద్యార్థుల ప్రయోగాలను పరిశీలించారు. విద్యార్థుల ప్రయోగాలు అద్భుతమని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు అన్నారు. జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు అందరూ మంచి ప్రయోగాలు చేసి ప్రదర్శించుతున్నారని అన్నారు. ఇలాంటి ప్రదర్శనలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న టాలెంట్ బయట పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా కొత్తగూడెం ఎంఈఓ మధురవాణి, ప్రభత్వ పరీక్షల విభాగం జిల్లా కార్యదర్శి మాధవరావు, జిల్లా విద్యా శాఖ కో ఆర్డినేటర్లు సతీష్ , సైదులు, నాగరాజశేఖర్, జిల్లా పరీక్షల విభాగం కార్యదర్శి నీరజ, చుంచుపల్లి, జూలూర్పాడ్,




లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ మండల విద్యా శాఖ అధికారులు బాలాజీ, ఝుంకీలాల్, కృష్ణయ్య, సత్యనారాయణ వివిధ పాఠశాలల హెడ్ మాస్టర్లు సంజీవరావు, ద్రౌపది, వాణి, లక్ష్మి, వివిధ పాఠశాలల విద్యార్థులు మీడియా ఇంచార్జ్ రాములు, దస్తగిరి, జహంగీర్ షరీఫ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# టాటా సేవలు మరువలేనివి

### అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** టాటా సేవలు మరువలేనివని భద్రాద్రి జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం విద్యానగర్లోని హనుమాన్ ఫంక్షన్ హాల్ బుధవారం జరిగిన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. టాటా అంటేనే ట్రస్ట్ అని అలాంటిది టాటా ఇన్సూరెన్స్ తాను కూడా తీసుకోవడం జరిగిందన్నారు. అందరికి ఇన్సూరెన్స్ అనేది చాలా అవసరమని ప్రతి ఒక్కరికి భీమా చేయించడం వలన ఆర్థిక రక్షణ ఉంటుందని తెలిపారు. బ్రాంచ్ ఏడిఓఏ రాము సుర మాట్లాడుతూ బ్రాంచ్ ముందుకు వెళ్ళడానికి ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదగడానికి టాటా ఏఐఏ ఉపయోగ పడుతుందన్నారు. ఇంక టాటా సేవలు ఉధృతం చేస్తామని చెప్పారు. బ్రాంచ్ మేనేజర్ సతీష్ జక్కుల మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో ఎక్కువగా పాలసీలు చేసి పలు కుటుంబాలను కాపాడగలిగామని పేర్కొన్నారు. ఎన్నో సేవ కార్యక్రమాలు చేశామని ఇంకెంతో ముందుకు సాగిపోతామని వివరించారు. ఆకట్టుకున్న నాటిక...ఓ మహిళా మేలుకో...అనే నాటికకు టాటా ఏఐఏ సీనియర్ బిజినెస్ అసోసియేట్ కమల రాణి కొచ్చెర్ల, ప్రసాద్ లీడర్, బ్రాంచ్ మేనేజర్ సతీష్ జక్కుల అద్భుతంగా ప్రాణం పోశారు. అందరికి ఇన్సూరెన్స్ ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇచ్చిన వారికి శాలువలు, మెమోటోస్ తో అదనపు కలెక్టర్ సన్మానించారు. వచ్చిన లీడర్స్ కూ అడ్వైసర్స్ అందరికి రతన్ టాటా బ్యాడ్జీలు కీ చైన్స్ ఇచ్చారు. ఇందులో వెంకటేష్, రాహుల్, లీడర్స్ కొర్ర రాములు, పాషా, సుధాకర్, మానస, పావని మహేష్, సుమన్, ఆనంద్, మానస, సామ్రాజ్యం, జోత్స్న, గాయత్రీ, రాకేష్, దేవరాజ్, చందు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్లు రిజక్ట్ కాకుండా చూసుకోవాలి.

### రాజకీయ ప్రలోభాలకు గురికావద్దు తహశీల్దార్ వి.వెంకటేశ్వరరావు

**నేలకొండపల్లి, మహా:** పంచాయతీ ఎన్నికల కు సంబంధించిన నామినేషన్లు తిరస్కరణ కు గురి కాకుండా సవి వివరంగా వివరించాలని నేలకొండపల్లి తహశీల్దార్. వి.వెంకటేశ్వర్లు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు ఆర్.వో లు అప్రమతంగా ఉండాలని సూచించారు. హెల్ప్ డెస్క్ ద్వారా అనిన వివరాలు ను తెలియజేయాలని సూచించారు. నామినేషన్ల ను క్షుణ్ణంగా పరిశీలించాలని... వారికి చైతన్యం కల్పించాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని సూచించారు. ఈ నెల 30 న గ్రామ పంచాయతీ బోర్డుల వద్ద నోటిఫికేషన్ ను అంటించాలని సూచించారు. మూడు రోజుల పాటు నామినేషన్ల ను స్వీకరించాలని పేర్కొన్నారు. స్క్రూట్నీ, విత్ డ్రా, అభ్యర్థుల కు గుర్తుల ప్రక్రియలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికలలో ఆర్.వో.లు, ఏ.ఆర్.వో లు, సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ట్రైనర్ పెద్ది జగన్నాధం వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.






# ఏడీ రామారావుకు ఘన సన్మానం

**నేలకొండపల్లి,మహా:** స్థానిక విద్యుత్ శాఖ ఏఈ కె.రామారావు ఏడీ గా పదోన్నతి పోందినబదీలీ పై వెళ్తున్న సందర్భంగా బుధవారం ఘనంగా సన్మానించారు. ఏఈ నుంచి ఇల్లందు ఏడీ గా పదోన్నతి పొందిన సందర్భంగా స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో పలువురు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు... వినియోగదారులకు మంచి సేవలు అందించి ఉత్తమ అధికారిగా పేరుపొందారని ప్రశంసించారు. మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యాక్షుడు తోళ్ల సురేష్, పట్టణ అధ్యక్షుడు గుండెపొంగు శ్రీకాంత్, మద్దెల కాళహస్తి. జర్నలిస్టు సంఘం ' నాయకులు పోలంపల్లి నాగేశ్వరరావు, పెంటమళ్ల కోటయ్య.గంజికుంట్ల వెంకన్న, అత్తులూరి హనుమంతరావు, మల్లేబోయిన ఉపేందర్, వడ్లమూడి వెంకటేశ్వర్లు. తేజావత్ గిరి, బీ.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ



**పినపాక,మహా:** జరుగనున్న పంచాయతీ ఎన్నికల కు సంబంధించి గురువారం నుంచి సర్పంచ్, వార్డు మెంబర్లకు నామినేషన్లు స్వీకరిస్తున్నామని పినపాక ఎంపీఓ వెంకటేశ్వర రావు తెలియజేశారు. బుధవారం ఆయన పినపాక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద మాట్లాడారు.మండల పరిధి 23 గ్రామపంచాయతీలకు సంబంధించి 6 గ్రామ పంచాయతీల వద్ద నామినేషన్లు స్వీకరిస్తున్నట్లుగా తెలిపారు. మూడు రోజులపాటు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. పినపాక, సీతంపేట, బయ్యారం, జానంపేట, దుగినే పల్లి , జగ్గారం పంచాయతీల వద్ద ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు నామినేషన్ పత్రాలను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అందించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని తెలియజేశారు.

# ఇసుక లారీలపై ప్రత్యేక దాడులు

మహా ఎఫెక్ట్..

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ఇసుక ర్యాంపుల వద్ద నెలకొన్న అక్రమాలు, అన్యాయలతో పాటు తాజా వివాదం పెద్ద ఎత్తున చర్చనీయాంశమవడంతో రెవెన్యూ శాఖ కదిలింది. బుధవారం తాసిల్దార్ అద్దంకి నరేష్ బుధవారం స్వయంగా రంగంలోకి దిగి ఇసుక లారీలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. రాంపులలో జరుగుతున్న వివాదాలను **ఏఎన్ఎన్ మహా పత్రిక** వెలుగులోకి తెచ్చిన నేపథ్యంలో తాసిల్దార్ వెంటనే చర్యలు చేపట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని చినరాయిగూడెం, అన్నారం, అనంతారం ఇసుక ర్యాంపుల నుంచి బయలుదేరిన లారీలను అడ్డుకుని బుకింగ్ స్లిప్పులు, టీజీఎండిసి వే బిల్లులు పరిశీలించారు. అలాగే లారీల్లో ఓవర్‌లోడ్ ఉన్నదా? జీరో ఇసుక రవాణా జరుగుతుందా? అనే అంశాలపై క్షుణ్ణంగా తనిఖీలు జరిపారు. రెవెన్యూ సిబ్బంది సమక్షంలో తాసిల్దార్ ఒక్కో లారీని ఆపి వివరాలు సేకరించిన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఇసుక ర్యాంపుల్లో జరుగుతున్న అక్రమాలపై చేపట్టిన ఈ సడెన్ చెక్‌లు డ్రైవర్లు, ఇసుక ర్యాంపు సైటు ఇన్‌చార్జిలలో కంగారును రేపాయి. స్థానిక ప్రజలు ఇప్పటికే ఎన్నో రోజులుగా ఇసుక రవాణాలో జరుగుతున్న అక్రమాలపై ఆవేదన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో తాసిల్దార్ చర్యలు శ్లాఘనీయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రెవెన్యూ విభాగం మరింత కఠిన చర్యలు తీసుకుంటుందన్న సమాచారం కూడా వెల్లువడుతోంది.



## సేంద్రియ ఉత్పత్తులకు మంచి డిమాండ్

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** సేంద్రియ ఉత్పత్తులకు భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉంటుందని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. బుధవారం పాల్వంచ మండలం కొత్తూరు గ్రామంలో ఏర్పాటు చేసిన చరిత సేంద్రియ కౌజు పిట్టల పెంపకం యూనిట్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా యూనిట్‌లో అమలవుతున్న సేంద్రియ పద్ధతులు కౌజు పిట్టల పెంపకం విధానాలు పరిశుభ్రత ప్రమాణాలు ఉత్పత్తి ప్రక్రియలు ప్యాకేజింగ్ మార్కెటింగ్ వ్యవస్థలను సమగ్రంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. సేంద్రియ ఉత్పత్తులపై భవిష్యత్తులో అత్యధిక డిమాండ్ ఉంటుందన్నారు. ఆరోగ్యంపై ప్రజల్లో పెరుగుతున్న అవగాహన దృష్ట్యా సేంద్రియ విధానాలు తప్పనిసరి అవుతున్నాయి అని కౌజు పిట్టల పెంపకానికి అవసరమైన దానాన్ని బయటి మార్కెట్ నుండి కొనుగోలు చేయకుండా మొక్కజొన్న పిండి పల్లి చెక్క వంటి స్థానిక వనరులను ఉపయోగించి సేంద్రియ పద్ధతిలో తయారు చేయడం ద్వారా రైతులకు ఖర్చులను తగ్గించడమే కాక ఉత్పత్తుల నాణ్యతను పెంచుతుందని సూచించారు.



## కొలిక్కి వచ్చిన సర్పంచ్ అభ్యర్థుల జాబితా

**నేలకొండపల్లి, మహా:** స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా కొలిక్కి వచ్చింది...అభ్యర్థుల జాబితా సింగిల్ పేరు కోసం గ్రామ పంచాయతీల వారీగా మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి సమీక్ష సమావేశాలను నిర్వహించారు. మండలం లోని 32 గ్రామపంచాయతీల ముఖ్య నాయకులతో ప్రత్యేకంగా గ్రామాల వారీగా సమీక్ష చేశారు. సింగిల్ పేరు తో జాబితా ను సిద్ధం చేసేందుకు కసరత్తు చేపట్టారు. కాగా, ఒకటి. రెండు చోట్ల ఇరువురు అభ్యర్థులు పేర్లు పరిశీలన కు ఇచ్చినట్లు సమాచారం. పోటీ ఉన్న పంచాయతీల పై పరిశీలన కమిటి ప్రతినిధులు 'నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కోడాలి గోవిందరావు లు గ్రామ ముఖ్య నాయకులతో చర్చించారు. మండ లంలోని పలు పంచాయతీలను ఏకగ్రీవం చేసేం దుకు కూడ కార్యచరణ ను రూపొందించారు. పార్టీ ప్రకటించిన అభ్యర్థిని వ్యతిరేకించే వారిపై' చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. గెలుపే లక్ష్యంగా పని చేయాలని ముఖ్య నాయకులకు దయాకర్రెడ్డి పిలుపునిచ్చారు. బొందయ్య, రాయపూడి నవీన్, మెశా శంకర్, వెంకనన, వీరభద్రం, బచ్చలకూరి నాగరాజు, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, జెర్రిపోతుల అంజిని, మేకల వెంకటేశ్వర్లు, బోయిన వేణు, తన్నీరు కృష్ణమూర్తి, కడియాల నరేష్, నంబూరి రామారావు, పాకనాటి కన్నారెడ్డి, కొమ్మినేని విజయ్బాబు, గుండా బ్రహ్మం, గరిడేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ ఎన్నికల్లో ఎస్సి, ఎస్టీ, బీసీలకు మద్దతు

**ఖమ్మం, మహా:** పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే ఎస్సి, ఎస్టీ, బీసీ , మైనార్టీ అభ్యర్థులకు తాము మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు విశ్వనాథ గౌడ్ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గతంలో 22 శాతం రిజర్వేషన్ ఉండేదని...ఇప్పుడు 17 శాతానికి పరిమితం చేశారన్నారు. దీనిని 42 శాతానికి పెంచాలన్నారు...ప్రభుత్వం 42 జీవో ద్వారా బీసీ లకు 22 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసిందని, వాస్తవానికి 11.7 శాతం అమలైందని అన్నారు. ఖమ్మం జిల్లాలో రఘునాథపాలెం, తిరుమలాయపాలెం మండలాల్లో ఒక్క పంచాయతీ నీ బీసీ లకు కేటాయించకుండా అన్యాయం చేశారన్నారు. ఈడబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ ఎవ్వరూ అడగలేదని, దీనిపై ఎవ్వరూ కోర్టుకు వెళ్లలేదని అయినా అమలు చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ ప్రజాపతి, ఉమ్మడి జిలా సోషల్ మీడియా కన్వీనర్ సాయి చరణ్ పటేల్, టౌన్ నాయకులు కుసుమ శ్రీనివాస్ నేత తదితరులు పాల్గొన్నారు




## పారదర్శకంగా సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయాలి

**ఖమ్మం,మహా:** సమాచార హక్కు చట్టాన్ని పారదర్శకంగా అమలు చేయాలని ఆర్టిఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు. కలెక్టరేట్ లో ఆర్టిఐ కమీషనర్, బుధవారం సమాచార హక్కు చట్టం దరఖాస్తులపై వచ్చిన అప్పిల్లను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో వివిధ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టిఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ గత 2 సంవత్సరాల పాటు ఆర్టిఐ కమీషనర్ నియామకం కాకపోవడంతో చాలా కేసులు పెండింగ్ ఉన్నాయని అన్నారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కారం చేయాలనే ఉద్దేశ్యంతో జిల్లాల పర్యటన చేపట్టామని అన్నారు.



## బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం మొండిచెయ్యి

**ఖమ్మం సిటీ, మహా:** తెలంగాణ లో రానున్న స్థాన క సంస్థల ఎన్నికలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ విధానం లోపభూయిష్టగా ఉందని దుయ్యబట్టరు . తెలంగాణా లో 50శాతం కి పైగా జనాభా ఉన్న బీసీ లకు కేవలం 17 శాతం రిజర్వేషన్ కేటాయించి ఆరోపించారు . రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు 42 శాతం ఇస్తామని ప్రగల్భాలు పలికి ఇప్పుడు అసలుకే మోసం చేసి తీవ్రమైన అన్యాయం చేసిందని అన్నారు . భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఒక్క సర్పంచ్ స్థానానికి కూడా బీసీ కేటాయించకపోవడం , రాష్ట్రం లోని కొన్ని మండలాలో సర్పంచ్ స్థానాలలో ప్రాతినిధ్యం బీసీ లకు లేకపోవడం ఇదెక్కడి రిజర్వేషన్ విధానం అని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు . ఖమ్మం జిల్లాలో కేవలం 9.54 శాతం మాత్రమే ఉందన్నారు. ఇది ఇలానే కొనసాగితే రాష్టంలో బీసీ లు మీకు తగిన బుద్ధి చెబుతారాని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు .



FOLLOW: @ANNTELUGU
27-11-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# పాఠశాలలో అధ్యక్షా...!







**కూసుమంచి, మహా:** విద్యార్థులే ప్రజాప్రతినిధులుగా అదరగొట్టారు. సభా పర్వాన్ని నిర్వహించి ఔరా అనిపించారు. ప్రధానమంత్రిగా , రాష్ట్ర పతి, ప్రతిపక్ష నేతలుగా చిన్నారులు ఆకట్టుకున్నారు. అసలైన పార్లమెంట్ ను తలపించేలా వాడీవేడిగా చ్చలు జరిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కూసుమంచి ఉన్నత పాఠశాలలో బుధవారం మాక్ పార్లమెంట్ మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి ఆధ్వర్యంలో




అట్టహాసంగా నిర్వహించారు. తొలుత ప్రజాప్రతినిధుల ప్రమాణస్వీకారంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం స్పీకర్ ఎన్నిక జరిగింది. అధికార, ప్రతిపక్ష పాత్ర పోషించి సభ్యులు ప్రశ్నల వర్షం, అధికారపక్షం సమాధానాలతో సందడిగా సాగింది. ప్రతిపక్ష నాయకులు సంధించిన ప్రశ్నలకు అధికార పక్షం వారు దీటుగా సమాధానాలు ఇచ్చారు. సుదీర్ఘంగా చర్చలు



జరిపారు. బిల్లులను ప్రతిపాదించి ఆమోదించారు. రాష్ట్ర పతి ప్రసంగం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి మాట్లాడుతూ.. మాక్ పార్లమెంట్ ఆసాంతం అసలైన పార్లమెంట్ తలపించిందన్నారు. మాక్ పార్లమెంట్ ద్వారా భారత రాజ్యాంగ విలువలు, పార్లమెంట్ సమావేశాలపై అవగాహన కలుగుతుందన్నారు. పార్లమెంట్ లో జరిగే చర్చలు వివిధ అంశాలను గురించి కులకశంగా తెలుసుకున్నారన్నారు. ఇటువంటి కార్యక్రమాల వలన నాయకత్వ లక్షణాలు అలవడుతాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులను మాక్ పార్లమెంట్ నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ చూపిన సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు నూర్జహన్, శ్రీలక్ష్మి, నరేశ్, హరీశ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# మైనార్టీ గురుకులం తనిఖీ చేసిన డిఐవో

**కారేపల్లి, మహా:** కారేపల్లి ఎస్ఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న మైనార్టీ గురుకుల విద్యాలయాన్ని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు బుధవారం సందర్శించారు. గురుకులం లో వసతి సౌకర్యాలను పర్యవేక్షించారు. భోజనశాల, స్టోర్ రూమ్, టాయిలెట్స్ , ఆహార పట్టిక, తరగతి గదులు, ప్రయోగశాల, విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి భోజనం చేశారు. విద్యార్థులతో ముచ్చటించారు. గురుకులంలో సౌకర్యాలపై సంతృప్తి ని వ్యక్తం చేశారని ప్రిన్సిపల్ సావిత్రి తెలిపారు. గురుకులమును సందర్శించిన వారిలో మైనారిటీ సంస్థ ఖమ్మం ఆర్ఎల్సీ అరుణ కుమారి ఉన్నారు.

# 4 లేబర్ కోడ్‌లతో కార్మిక హక్కులపై దాడి

**మణుగూరు, మహా:** కార్మికుల హక్కులను హరించే కుట్రగా నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ మణుగూరు ఏరియా కార్మిక సంఘాలు బుధవారం జివిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఏరియా జీఎం దుర్గం రాంచందర్ కు వినతి పత్రాన్ని అందజేశాయి. కేంద్రంలోని బీజేపీ



ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్ సంస్థలకు లాభదాయకంగా ఉండేలా తెచ్చిన 4 లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ టిబిజికెయస్, ఏఐటియుసి, ఐఎన్‌టియుసి, సిఐటియు ఐక్య వేదికగా ధర్నా నిర్వహించారు. ధర్నాలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొని కార్మిక హక్కులను రద్దు చేసే నల్ల చట్టాలు రద్దు చేయాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ.. పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం కేంద్ర సర్కార్ దుష్టపన్నాగమని విమర్శించారు. 2020 నుంచి 2025 జూలై 9 వరకు దేశవ్యాప్తంగా కార్మిక వర్గం చేసిన సమ్మెలు, పోరాటాలు, మహాధర్నాలతో చేసిన హెచ్చరికలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. మోదీ సర్కార్ తీసుకొచ్చిన ఈ నల్ల చట్టాలు కార్మికుల జీవితం, భవిష్యత్తును దెబ్బతీస్తాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకునే వరకూ పోరాటం ఆగదని, కార్మికులు సమరశీలా పోరాటాలకు సిద్ధంగా ఉండాలనారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు వత్సవాయి కృష్ణంరాజు, నాగేల్లి వెంకట్, బంగారి పవన్ కుమార్, దీశెట్టి రమేష్, మురళీ కృష్ణ, మస్తాన్, చిరుత వెంకటేశ్వర్లు, గుగులోత్ రమేష్ నాయక్, పద్దం శ్రీనివాస్, కటారి ప్రసాద్, బక్క సుధాకర్ యాదవ్, రాజేష్, వినోద్ కుమార్, బీరయ్య, ఇమ్రాన్, సాయి, సర్వే నరేష్, ధర్మానందరావు, వెంకట్, నాయుడు సతీష్, సోషల్ మీడియాలో సైద్ ఇమ్రాన్ ఖాన్ పాల్గొన్నారు.



# కారేపల్లి కస్తూర్బాలో రాజ్యాంగ దినోత్సవం

**కారేపల్లి, మహా:** కారేపల్లి కస్తూర్బా విద్యాలయంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ జి ఝాన్సీ సౌజన్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగం, పౌరహక్కుల, విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. రాజా దినోత్సవ సందర్భంగా విద్యార్థులు గీసిన చిత్రలేఖనాలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం విజయలక్ష్మి, ఎం స్వాతి, కవిత, ఎండి షహినా సుల్తానా, విజయమమత, కృష్ణవేణి, వసంత తదితరులు పాల్గొన్నారు



# కార్పొరేట్ గూటిలో కన్నీటి గాథలు

ఖమ్మం, మహా: విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన విద్యాలయాలు వ్యాపార కేంద్రాలుగా మారుతున్నాయా? క్రమశిక్షణ నేర్పించాల్సిన చోట వేధింపులు రాజ్యమేలుతున్నాయా? ఖమ్మం నగర శివారులోని వెలుగుమట్ల ప్రాంతంలో ఉన్న ఓ ప్రముఖ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అవుననే అనిపిస్తోంది. అక్రమ అడ్మిషన్లు, అధ్యాపకుల అసభ్య ప్రవర్తన, అనుమతి లేని భవనాల్లో తరగతులు నిర్వహిస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. కళ్ళ ముందు అన్యాయం జరుగుతున్నా, బాధ్యత గల పదవుల్లో ఉన్నవారు మౌనం వహించడం వెనుక ఆంతర్యం ఏమిటనే ప్రశ్న ఇప్పుడు సర్వత్రా వినిపిస్తోంది. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల పరిధిలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాల తీరు ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం పక్కన పెడితే, కనీస భద్రత కల్పించడంలోనూ సదరు యాజమాన్యం విఫలమైందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా కళాశాలలోని కొందరు అధ్యాపకులు విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని, వారి మాటలు, చేతలు విద్యార్థులను మానసిక ఆందోళనకు గురిచేస్తున్నాయని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. చదువు చెప్పాల్సిన గురువులే వేధింపులకు పాల్పడుతుంటే, ఇక రక్షణ ఎక్కడుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమాలపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు సాక్ష్యాధారాలతో సహా ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యంగా మారింది. విద్యార్థుల భద్రత, వారి భవిష్యత్తు వంటి అత్యంత కీలకమైన అంశాలపై జిల్లా యంత్రాంగం స్పందించకపోవడం గమనార్హం. ఫిర్యాదులు అందినప్పుడు తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, కనీస స్పందన కూడా చూపకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. జిల్లా కేంద్రంలోని అదనపు కలెక్టర్ స్థాయి అధికారికి నేరుగా వినతిపత్రం సమర్పించినా, సమస్య పరిష్కారానికి నోచుకోకపోవడం విద్యా వ్యవస్థలోని డొల్లతనాన్ని బయటపెడుతోంది. విద్యార్థుల కన్నీటి కేకలు అధికారుల చెవికి ఎక్కడం లేదని విద్యార్థి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, నిబంధనలకు విరుద్ధంగా ఈ కళాశాల నిర్వహణ సాగుతోందనే విమర్శలు బలంగా ఉన్నాయి. అనుమతి లేని భవనాల్లో తరగతులు నిర్వహించడం, ఒకచోట అనుమతి తీసుకుని మరోచోట అనధికారిక బ్రాంచ్‌లు నడపడం వంటివి ఇక్కడ సర్వసాధారణంగా మారాయి. ఇంత జరుగుతున్నా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు కానీ, జిల్లా కలెక్టర్ కార్యాలయం కానీ చర్యలు తీసుకోకపోవడం కార్పొరేట్ శక్తులకు వారు కొమ్ముకాస్తున్నారా అనే సందేహాలను రేకెత్తిస్తోంది. అధిక ఫీజుల పేరిట తల్లిదండ్రుల నుంచి లక్షలు దండుకుంటున్న యాజమాన్యం, కనీస ప్రమాణాలు పాటించకుండా విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటోంది.

# ఎలక్షన్ కోడ్ నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు...




కారేపల్లి, మహా: భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ నందు ఎలక్షన్ కోడ్ నియమాలు అందుబాటులో వచ్చినందున పంచాయతీ కార్యదర్శి పెండ్ర అనిల్ పంచాయతీ సిబ్బందితో కలిసి గ్రామాలలో వున్న వివిధ పార్టీల నాయకుల ఫ్లెక్సీలను అలాగే పార్టీ గుర్తులు కలిగిన చిహ్నాలను తొలగించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామస్థులు, వివిధ పార్టీల నాయకులు నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తపదని , గ్రామం లో ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాత్రికి రాత్రే రాజయోగం..

ఖమ్మం, మహా: సాధారణంగా ఎన్నికలంటేనే డబ్బు ప్రవాహం, మందు, విందు రాజకీయాలు, ఓటు కోసం గడప గడపకూ తిరిగే నాయకులు కనిపిస్తారు. కానీ, తెలంగాణలో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో రెండు చోట్ల మాత్రం సీన్ పూర్తిగా రివర్స్ అయ్యింది. అక్కడ పైసా ఖర్చు లేదు, ప్రచారం అసలే లేదు.. కనీసం పోటీ చేసే నాథుడే లేడు. నిన్నటి దాకా రెక్కాడితే గానీ డొక్కాడని బతుకులు వెళ్లదీస్తున్న నిరుపేద కుటుంబాలకు అదృష్టం 'రిజర్వేషన్ల' రూపంలో వరించింది. ఒక్క ఓటు అడగకుండానే, నామినేషన్ వేస్తే చాలు సర్పంచ్ పీఠం దక్కే అరుదైన జాక్‌పాట్ ఇది. ఖమ్మం, వికారాబాద్ జిల్లాల్లో చోటుచేసుకున్న ఈ అద్భుత ఘట్టం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి రేపుతోంది. ఖమ్మం జిల్లా చింతకాని మండలం రాఘవాపురంలో దాదాపు 471 మంది ఓటర్లు ఉన్నప్పటికీ, అక్కడ ఎస్టీ సామాజిక వర్గానికి చెందినది కేవలం ఒక్కటే కుటుంబం. ఆ గ్రామంలో కాంపల్లి కోటమ్మ, ఆమె కుమారుడు రమేశ్ మాత్రమే నివసిస్తున్నారు. సర్పంచ్ పదవి ఎస్టీ మహిళకు రిజర్వ్ కావడంతో కోటమ్మకు పోటీనే లేకుండా పోయింది. ఇక ఆమె కుమారుడు రమేశ్ 4వ వార్డు మెంబర్‌గా ఎన్నిక కానున్నారు. ఆ సామాజిక వర్గంలో పోటీకి మరో వ్యక్తి కూడా లేకపోవడంతో, తల్లి సర్పంచ్‌గా, కొడుకు వార్డు మెంబర్‌గా ఏకగ్రీవం కావడం ఖాయమైంది. దేవుడు వరమిస్తే ఇలాగే ఉంటుందేమోనని గ్రామస్తులు ఆశ్చర్యపోతున్నారు. ఇదే తరహా అదృష్టం వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మంతన్ గౌడ్ గ్రామంలోని ఓ నిరుపేద కుటుంబాన్ని వరించింది. ఈసారి సర్పంచ్ స్థానం ఎస్టీకి రిజర్వ్ కాగా, గ్రామం మొత్తంలో ఆ సామాజిక వర్గానికి చెందినది ఎరుకలి భీమప్ప, వెంకటమ్మ కుటుంబం ఒక్కటే. బుట్టలు అల్లుతూ, ఊరూరా తిరుగుతూ చీపుర్లు అమ్ముకుంటే గానీ వారి ఇల్లు గడవదు. వారి కొడుకులు బతుకుదెరువు కోసం నగరంలో ఆటోలు నడుపుతున్నారు. అలాంటి పేద కుటుంబానికి ఇప్పుడు రాజయోగం పట్టింది. సర్పంచ్ పదవితో పాటు, ఎస్టీ జనరల్, ఎస్టీ మహిళకు కేటాయించిన రెండు వార్డులు కూడా వీరి కుటుంబానికే దక్కనున్నాయి. రాజకీయ గంధం తెలియని ఆ కుటుంబం, ఇప్పుడు నేరుగా గ్రామ పాలన పగ్గాలు చేపట్టబోతోంది. రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు విడతల్లో పోలింగ్ జరగాల్సి ఉండగా, మిగతా చోట్ల అభ్యర్థులు గెలుపు కోసం తంటాలు పడుతున్నారు. కానీ ఈ రెండు గ్రామాల్లో మాత్రం ఆ కుటుంబాలు అప్పుడే విజయోత్సవాలకు సిద్ధమయ్యాయి. కేవలం నామినేషన్ పత్రం దాఖలు చేస్తే చాలు.. వారి జీవితం మారిపోతుంది. ప్రజాస్వామ్యంలో ఇలాంటి అరుదైన దృశ్యాలు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. ఏది ఏమైనా, ఈ పంచాయతీ ఎన్నికలు ఆ రెండు నిరుపేద కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడం ఖాయంగా కనిపిస్తోంది.

# ఇందిరమ్మ రాజ్యాన్ని చూపిస్తాం



మణుగూరు, మహా: ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యాన్ని అమలు చేసి చూపించే పనిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం దూసుకెళ్తోందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ ఎంపీ పోరిక బలరాం నాయక్ అన్నారు. బుధవారం మణుగూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన.. ప్రణాళికాబద్ధంగా ప్రజల ఆశలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో అటకెక్కిన అనేక అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి పునఃప్రారంభించి పూర్తి చేస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు అర్థంపర్థం లేనివేనని వ్యాఖ్యానించిన బలరాం నాయక్.. విద్య, సంక్షేమం, మౌలిక వసతుల రంగాల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పష్టమైన దిశగా అడుగులు వేస్తోందన్నారు. పేదలకు సన్న బియ్యం, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైతులకు రుణమాఫీ, సబ్సిడీలు, సింగరేణి కార్మికులకు లాభాలలో వాటా, బోనస్, గ్రామీణ రహదారుల అభివృద్ధి.. ఇవన్నీ ప్రజల జీవనోపాధిని బలోపేతం చేస్తున్నాయని తెలిపారు. అలాగే పినపాక నియోజకవర్గ విషయానికి వస్తే గతంలో నేను కేంద్ర మంత్రిగా ఉండగా మంజూరు చేసిన నిధులతో జరిగిన పనులే ఇప్పటికీ కనిపిస్తున్నాయి. కొత్తగా జరిగిన అభివృద్ధి ఏమీలేదన్నారు. అయితే ఇక ముందూ పినపాక అభివృద్ధికి నా వంతు కృషి అహర్నిశలూ కొనసాగిస్తానని బలరాం నాయక్ హామీ ఇచ్చారు. సమావేశంలో నాయకులు ఆవుల సర్వేశ్వరరావు, బానోతు లక్ష్మణ్ నాయక్, పాలమూరు రాజు, రవి, పాషా, సతీష్, వెంకట్రావు, జాన్, కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు.

# నవీన్ యాదవ్‌ను సన్మానించిన గిరీశం

భద్రాద్రి కొత్తగూడెం, మహా: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన నవీన్ యాదవ్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన గాంధీ పథకం జిల్లా కన్వీనర్ చింతలచెరువు గిరీశం బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గిరీశం మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన నవీన్ యాదవ్ ప్రజలకు విస్తృత సేవ అందించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవీన్ యాదవ్ కు మంత్రి పదవి కూడా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరీశం కుటుంబ సభ్యులు వినోదిని, అనూష, రాజేశ్వరరావు, రాము, తులసి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయితీ ఆఫీస్‌లో చీరల పంపిణీ కార్యక్రమం



బోనకల్ మహా: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తరతరాలు చెప్పుకునే విధంగా ప్రజల కోసం ప్రజల చేత పరిపాలన చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అనేక పథకాలు ప్రజలు కు గుర్తుండిపోయే విధంగా పరిపాలన సాగిస్తున్నారు పథకంలో భాగంగా ఇందిరమ్మ చీరలు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మహిళకు చీరలు పంపిణీ చేస్తున్నారు అదేవిధంగా గోవిందపురం ఎల్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో పంచాయత్ ఆఫీస్ దగ్గర చీరల పంపిణీ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉమ్మినేని బాబు కళ్యాణపు నాగేశ్వరావు యువజన నాయకుడు ఉమ్మినేని రమేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు సాదం కొండ ధర్మపురి స్వరూప మంద రాజమణి ఆదూరి మనోజ్ కుమార్ ఉమ్మినేని ప్రవీణ్ గ్రామ దీపిక ముత్తారావు కరుణ ఇందిరా దైరీ నెంబర్ ఏసు పోగు అరుణ కొత్త పల్లిలక్ష్మి గ్రామ సెక్రెటరీ మురళి బ్రహ్మం తదితులు పాల్గొన్నారు



## మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం



**సత్తుపల్లి,మహా:** మహానాడు ఆధ్వర్యంలో మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా మాల మహానాడు కార్యాలయంలో అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించి రాజ్యాంగ దినోత్సవం ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ముడుసు జాకబ్ ప్రతాప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ఏకపక్షంగా చేసి మాలలకు తీవ్ర అన్యాయం చేశారని, మాలలకు విద్యా, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ రంగాలలో తీవ్ర న్యాయం చేశారని దీనికి నిరసన రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో మాల మహానాడు కార్యక్రమాలను విస్తృత ప్రచారం చేయడానికి కమిటీలను ఏర్పాటు చేయాలని, ఈ దిశగా మాలలు యోధుల్లా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తొగరు భాస్కర్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి, జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కొరివి భాస్కర్, ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ కరాటే వేణు, మేకల రవి, తురక సురేష్, కొదమగుండ్ల మధు, ఇనుకొండ సందీప్, ఖమ్మం జిల్లా మాల మహానాడు ప్రచార కార్యదర్శి పాగ యోనా తదితరులుపాల్గొన్నారు.

# ఆజాద్ విద్యాసంస్థల ఔదార్యం

### బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన సైదులు మాస్టార్ కుటుంబానికి ఆసరా..

### నాలుగు నెలల క్రితమే సైదులు మాస్టారు భార్య క్యాన్సర్ తో మృతి

### భార్య, భర్త అకాల మరణం చెందడంతో అనాథ అయిన కూతురు

### అనాథగా మారిన బాలిక అభ్యున్నతి కోసం ఆజాద్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**కూసుమంచి, మహా:** కూసుమంచి మండల కేంద్రంలోని ఆజాద్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఔదార్యం చాటుకున్నారు. ఆజాద్ విద్యాలయంలో ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయుడు షేక్ సైదులు ఇటీవల కాలంలో ఆకస్మిక మరణం చెందారు. సైదులు మాస్టార్ భార్య కూడా ఇటీవల క్యాన్సర్ వ్యాధితో మరణించింది. దీంతో వారి ఒక్కగానొక్క కూతురు అనాథగా మారింది. తల్లిదండ్రులను కోల్పోయిన బాలిక అభ్యున్నతికోసం పాఠశాల యాజమాన్యం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో విరాళాలు సేకరించి సైదులు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. గత 30సంవత్సరాలుగా ఇంగ్లీష్ బోధిస్తున్న సైదులు మాస్టార్ అకస్మాత్తుగా మరణించడంతో ఆయన ఒక్కగానొక్క కూతురు అనాథగా మారింది. ఎన్నో ఆశలు పెట్టుకుని తన కూతురుని ఉన్నతచదువులు చదివించాలనే సైదులు మాస్టార్ ఆశయం మధ్యలోనే కూలిపోవడంతో ఆజాద్ విద్యాసంస్థల చైర్మన్, అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జానీ మాస్టార్,



విద్యాసంస్థల అకాడమిక్ డీన్ అజహరుద్దీన్ లు ప్రత్యేక చొరవతో తల్లితండ్రులను కోల్పోయిన బాలిక కోసం కూసుమంచి బ్రాంచ్ విద్యాసంస్థలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల సహకారంతో లక్షరూపాయలు సేకరించి బుధవారం అకాడమిక్ డీన్ అజహరుద్దీన్ కూతురు జన్మదినం సందర్భంగా సైదులు మాస్టార్ కూతురుకి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా అకాడమిక్ డీన్ అజహరుద్దీన్ మాట్లాడుతూ తమ విద్యాసంస్థలో సుధీర్ఘకాలంగా ఇంగ్లీష్ ఉపాధ్యా యుడిగా ఎందరో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిన సైదులు మాస్టార్ తన కూతురు భవిష్యత్తు కోసం అనేక సార్లు ఎంతో ఉన్నతంగా, ప్రయోజకురాలిగా



తన కూతురును చూడాలని కలలు కనేవాడని గుర్తు చేసుకున్నారు. నేడు సైదులు మాస్టార్, తన భార్య అకస్మాత్తుగా మరణించడంతో అనాథగా మారిన ఆ అభాగ్యురాలిని ఆజాద్ విద్యాసంస్థలు అక్కున చేర్చుకున్నాయని అన్నారు. మామిళ్లగూడెం బ్రాంచ్ నుంచి కూడా ఆర్థికసాయం పెద్దమొత్తంలో బాలిక అమ్మమ్మ సమక్షంలో అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆజాద్ విద్యాసంస్థల ఎండీ జానీ మాస్టార్, అకాడమిక్ డీన్ అజహరుద్దీన్, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక స్వేచ్ఛను హరించే లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి



**సత్తుపల్లి, :మహా:** స్థానిక సత్తుపల్లి పట్టణంలో కార్మిక భద్రతా చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చిన కేంద్ర నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు జే.ఏ.సీ ఐక్య కార్మిక సంఘాలు ధర్నా నిర్వహించారు.కార్మికుల హక్కులను రక్షించేందుకు రూపుదిద్దుకున్న అనేక కార్మిక చట్టాలను చెల్లాచెదురుగా చేసి , వాటిని నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, వాటి అమలును వెంటనే రద్దు చేయాలని జే.ఏ.సి ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ డిమాండ్ చేస్తూ సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు జే.ఏ.సీ కార్మిక సంఘాల నాయకులు , ఉద్యోగుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా , రద్దు చేయాలని ఆందోళన కార్యక్రమం నిర్వహించి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రెటరీ తీగల క్రాంతికుమార్ , ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ , సిఐటియు ప్రతినిధి కార్తీక్ , ఐఎన్టీయూసీ నాయకులు నాగ ప్రకాష్ , బాలాజీ , నాగేశ్వరరావు , కోటి , ఏఐటీయూసీ నాయకులు భరణి , నరసింహారావు , ప్రసాద్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుండి నామినేషన్ల స్వీకరణ

**బూర్గంపహాడ్ మహా:** నేటి నుండి సర్పంచ్ మొదటి విడత ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఉన్న 18 గ్రామ పంచాయతీలలో నామినేషన్ల స్వీకరణకు మండల ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కాగా మండల వ్యాప్తంగా 8 రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల ఎన్నికల అధికారి జమలారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీలైన బూర్గంపహాడ్ నామినేషన్లు బూర్గంపహాడ్ గ్రామపంచాయతీకార్యాలయంలో, సారపాక నామినేషన్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో, నాగినేనిప్రోలు నామినేషన్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యుల నామినేషన్లు స్వీకరించనున్నారని తెలియజేశారు. ఇరవెండి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇరవెండి, మోతే, తాళ్ల గొమ్మూరు,కోయగూడెం పంచాయతీల సర్పంచ్ వార్డు సభ్యుల నామినేషన్లు స్వీకరించనున్నారు.

## నిశబ్ద ప్రేమ గెలిచింది

### పోలీస్ స్టేషన్‌లో ఒక్కటైన 'మూగ' జంట!



**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం బూర్గంపహాడ్ కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో జరిగిన వివాహ కార్యక్రమంలో .. ప్రేమకు బాష తో పనిలేదు.. భావం ఉంటే చాలు. మనసుల కలయికకు మాటలు అవసరం లేదు.. మౌనం చాలు. ఈ మాటలను అక్షరాలా నిజం చేస్తూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు పోలీస్ స్టేషన్ వేదికగా ఒక అపురూప ఘట్టం ఆవిష్కృతమైంది. మాటలు రాని, వినిపించని ఓ జంట కొండా నాగరాజు, మాలోత్ మల్లీశ్వరి తమ నిశబ్ద ప్రేమతో గెలిచి, పోలీసుల సమక్షంలో ఒక్కటైన తీరు అక్కడున్న వారిని కంటతడి పెట్టించింది.మౌనమే భాషగా..జనసంచారం నిండిన పట్టణంలో, చుట్టూ వేల శబ్దాలు వినిపిస్తున్నా.. ఈ ప్రపంచం మాత్రం నిశ్శబ్దం. చిన్ననాటి నుంచి మూగ, చెవిటి వైకల్యంతో బాధపడుతున్నప్పటికీ, వారి హృదయాలు మాత్రం ప్రేమ అనే భాష స్పష్టంగా అర్థం చేసుకున్నాయి. గత కొన్నేళ్లుగా ఒకరినొకరు కలుసుకుంటూ, కేవలం సంజ్ఞలతోనే (సంకేత భాష) తమ భావాలను, బాధలను, సంతోషాలను పంచుకుంటూ వచ్చారు. ఈ నిశ్శబ్ద ప్రయాణంలో వారి ప్రేమ మరింత బలపడింది.

## మర్యాదపూర్వకంగా కలిసిన పొంగులేటి అభిమానులు



**చింతకాని( మహా):** మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన పొంగిలేటి అభిమానులు అయిన జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,మండల కాంగ్రెస్ నాయకులు ఎల్లంపల్లి సతీష్ బాబు, యువజన కాంగ్రెస్ నాయకులు ఆలస్యం శంకర్, ఆలస్యం శ్రీనివాసరావు తదితరులుమంత్రి పొంగులేటిని కలిసినారు.ఈ సందర్భంగా మంత్రి సంక్షేమ కార్యక్రమాల అమలుతీరు గురించి అభిమానులను అడిగి తెలుసుకున్నారు.

## రామాలయంలో అయ్యప్ప మహా పడిపూజ



**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం రామాలయం ఆలయం ప్రాంగణంలో చిర్ర సతీష్ 18వ పడి గురుస్వామి శ్రీ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం శ్రీరంగం అజయ్ సాయి చక్రి స్వామి చే ఘనంగా నిర్వహించారు రామాలయ పీఠం గురు స్వాములు జయంత్ మాన్సింగ్ మంగీలాల్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కోలాహలంలో భక్తి శ్రద్ధలతో మార్మోగించారు భజన బృందం మంగీలాల్ నాయక్ స్వామి ఆధ్వర్యంలో ధూంధాం గా అయ్యప్ప మాల ధారణ స్వాములలో జోష్ నింపి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తి శ్రద్దలతో పాల్గొని సౌమ్య తీర్థప్రసాదాలు స్వీకరించి పాత్రులు అయ్యారు.

## గోవిందాపురం ఏ గ్రామ రైల్వే గేటు వద్ద అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని

### ఎంపీ రఘురామిరెడ్డి కి వినతి పత్రం అందజేశారు



**బోనకల్ మహా:** ఈరోజు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ని కలిసి గోవిందాపురంలో రైల్వే ఆర్ యు బి బ్రిడ్జి లేకపోవడం వల్ల ప్రజలు రవాణా వ్యవస్థ చాలా ఇబ్బంది పడుతుందని ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని ఎంపీ కి రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా విన్నవించడం జరిగినది. సానుకూలంగా స్పందించిన ఎంపీ గారు రైల్వే అధికారులతో మాట్లాడి త్వరలోనే బ్రిడ్జి నిర్మాణాన్ని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భాగం పాపారావు మండల నాయకులు భాగం నాగేశ్వరరావు మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు గండమాల రాయప్ప భాగం రాధాకృష్ణమూర్తి షేక్ యాసిన్ మొదలగు వారు పాల్గొన్నారు